



గురువులు


ఆదిశంకరాచార్య

ఆదిశంకరుల అమృత గుళికలు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం మహానుభావులైన **గీతా దీక్ష** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **గీతా దీక్ష** వారి వెబ్ సైట్: http://www.geetadeeksha.com
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

గీతా దీక్ష వారి వెబ్ సైట్:

http://www.geetadeeksha.com



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఆదిశంకరుల అమృత గుళికలు





1. కనకధారా స్తోత్రము
2. చంద్రశేఖరాష్టకము

ఆదిశంకరుల సంస్కృత మూలానికి
తెలుగు పద్య తాత్పర్య అనువాదం

రచన
అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.

మొదటి ప్రచురణ
మార్చి 2008

రచన
అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.

వెల : అమూల్యం

ప్రతులకు :
ఫ్లాట్ నెం. 5, ప్లాట్ నెం.61, సిద్ధార్థ నగర్,
హైదరాబాద్ - 38. ఫోన్ : 040-23814379

డి.టి.పి. & ప్రింటింగ్ :
కె. మురళీ కృష్ణ
9848515109

నేను నాలుగేళ్ళ క్రిందట ఆదిశంకరుల చంద్రశేఖరాష్టకాన్ని తెలుగు పద్యాలలో తాత్పర్య సహితంగా వ్రాశాను. దానిని కంప్యూటర్ ప్రింటు తీయించి అనెనా వెబ్‌సైట్‌లో భద్రపరచాను. నా ఆప్తులకి దానిని ప్రింటు తీయించి పుస్తక రూపంలో పంచిపెట్టాను.

క్రిందటేడు ఆదిశంకరుల కనకధారాస్తోత్రం కూడా అదే విధంగా చేసి పంచిపెట్టాను. ఎంతో తృప్తి పొందాను. ఇప్పుడు ఆ రెండింటినీ కలిపి ఒకే పుస్తకంగా ప్రింటు చేయించమని మిత్రులొకరు చక్కటి సలహా ఇచ్చారు. నేడు ఈ రెంటినీ కలిపి పుస్తకం రూపంలో అందిస్తున్నాను. నిత్య పారాయణ కోసం నిర్దేశించబడిన ఈ స్తోత్రాలు మానవులకి అత్యంత ప్రియమైన లక్ష్మీ కటాక్షాన్ని పొంది, మృత్యుంజయుని కృపచేత మృత్యుభీతి విముక్తలవటం కూడా సాధ్యమౌతుంది.

మృత్యువుండకూడదని కోరుకునేవారు దానవులు. ఇక దేవతలకి మృత్యువేలేదు. మనం మానవులం కదా. మనకి మృత్యుభీతి లేకపోవటమే గొప్పవరం. దరిద్ర్యభీతి, మృత్యుభీతి నివారించే ఈ దివ్య స్తోత్రాలు శ్రీఆదిశంకరాచార్య విరచితాలు. ఇంకొక విశేషం నాకు ఆది శంకరుల గురించి అనిపిస్తుంది. స్వామివారు కేవలం 32 సంవత్సరాల జీవిత కాలంలో 8 ఏండ్లు బాల్యం పోనూ మిగిలిన 24 ఏండ్లలో కాలడి (ప్రస్తుత కేరళ రాష్ట్రంలో ఒక గ్రామం) నుంచి తూర్పున పూరి, ఉత్తరాన కాశ్మీరం, పశ్చిమాన ద్వారక, దక్షిణాన కంచి వరకూ పయనించడమే గాక అక్కడి పండితులందరినీ గెలిచి బౌద్ధానికి నాస్తికతానికి నీళ్ళొదులుకునేలా చేసి మధ్యలో తల్లికిచ్చిన మాట ప్రకారం ఆమెకు ఉత్తర క్రియలు చేయటానికి కాలడి వచ్చి, సన్యాసికి దహన సంస్కారార్హత

లేదన్నవారి నోళ్ళు మూయించటానికి అగ్నిదేవుణ్ణి ప్రార్థించి అగ్నిని వ్రేల్పించిన మహానుభావుడు.

కనకధార సృష్టింపించిన కరుణామూర్తియేగాక ఒక వృద్ధునికి 'డుకృఞ్కరణే' అని భట్టీయం వేస్త మృత్యువు దగ్గర పడ్డవాడికి ఉపయోగమేమిటిరా నాయనా గోవిందుని భజింపరా అని బోధించిన సద్గురువు శ్రీశైలమల్లికార్జునుని దర్శించి శివానందలహరి చెప్పి శివుడే సర్వేశ్వరుడన్నారు. ఆయనకి ఏదైవమైనా ఒక్కటే. ఆత్మానుభవం పొందిన స్వామికి 'అహం బ్రహ్మాస్మి' అని బోధించినా అసంఖ్యాకమైన స్తోత్రాలు దైవమూర్తులందరి పేరునా రచించారు. అమ్మవారిని ఆరాధించారు. అమ్మ అనుగ్రహముంటే అష్ట సిద్ధులు అనుకోకుండానే వస్తాయని నిరూపించారు. శృంగేరిలో ఆదిశంకర పీఠాన్ని స్థాపించి అమ్మవారి నారాధించారు. అందుకనే ఆయనను జగద్గురు వన్నారంతా.

జీవితాన్ని పునీతం చేసే ఈ రెండు స్తోత్రాలకి పద్యరూపంలో చెప్పగలగటం నాపూర్వ జన్మ సుకృతమే కాక, శ్రీశంకర భగవత్పాదుల కృపకూడా అని నానమ్మకం.

ఈ రెండు దివ్యస్తోత్రాలతో బాటు ముగ్గురమ్మల మూలపుటమ్మ అర్ధశరీరమై యున్న ఆ అర్ధనారీశ్వరునిపై ఆదిశంకరులు చెప్పిన అర్ధనారీశ్వర స్తోత్రాన్ని పాఠకుల దివ్యానుభూతి కోసం యధాతథంగా అందిస్తున్నాను. చదివి ధన్యులవండి.

ఈ సంకలనం మీముందుంచి ధన్యుడినై మీ అందరికీ ఆనందం ఇచ్చే మహత్భాగ్యం కలిగినందుకు ఆనందిస్తున్నాను.

మరిన్ని దివ్య స్తోత్రాలకు

Please Visit my web

www.geetadeeksha.com

శ్రీ అర్ధనారీశ్వర స్తోత్రము

(శ్రీ మచ్ఛంకరాచార్య విరచితం)

చాంపేయగౌరార్ధ శరీరకాయై కర్పూర గౌరార్ధ శరీరకాయ।
ధమిల్లకాయై చ జటాధరాయ, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 1

కస్తూరికా కుంకుమచర్చితాయై, చితారజఃపుఞ్జ విచర్చితాయ।
కృతస్మరాయై వికృతస్మరాయ, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 2

ఝణత్క్వణత్కంకణ నూపురాయై, పాదాబ్జరాజత్ఫణి నూపురాయ
హేమాఙ్గదాయై భుజగాఙ్గదాయై నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 3

విశాల నీలోత్పలలోచనాయై, వికాసపం కేరుహలోచనాయ।
సమేక్షణాయై విషమేక్షణాయ, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 4

మన్దారమాలా కలితాలకాయై, కపాలమాలాఙ్కిత కన్ధరాయ।
దివ్యామ్బరాయై చ దిగమ్బరాయ, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 5

అమ్భోధరశ్యామలకున్తలాయై, తటిత్ప్రభాతామ్రజటాధరాయ।
నిరీశ్వరాయై నిఖిలేశ్వరాయ, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 6

ప్రపంచ సృష్టున్ముఖలాస్యకాయై, సమస్తసంహారక తాండవాయ।
జగజ్జనన్యై జగదేకపిత్రే, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 7

ప్రదీప్త రత్నోజ్జ్వలకుండలాయై, స్ఫురన్మహా పన్నగభూషణాయ।
శివాన్వితాయై చ శివాన్వితాయ, నమశ్శివాయై చ నమశ్శివాయ॥ 8

ఏతత్పఠేదష్టకమిష్టదంయో, భక్త్యా సమాన్యో భువిదీర్ఘ జీవీ।
ప్రాప్నోతి సౌభాగ్య మనన్తకాలం, భూయాత్సదాచాస్య సమస్త సిద్ధిః 9

అథ శ్రీ శివపంచాక్షర స్తోత్రము

శ్రీరస్తు

శుభమస్తు — అవిఘ్నమస్తు



శ్రీమత్ శంకర భగవత్పాద విరచిత
శ్రీ కనకధారా స్తోత్రము

తెలుగు పద్యములకు తేలికయైన తాత్పర్యము

రచన

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.

పరిచయము

కుంతీదేవి కృష్ణభగవానుని కష్టాలిమ్మని ప్రార్థించింది. కష్టాల్లో మనిషి నిరంతరమూ భగవంతుని ఆర్తితో తలుచుకుంటాడు. సుఖాల్లో తేలియాడేటప్పుడు ఎంతటి వాడికీ భగవంతుడు త్వరగా జ్ఞాపకం రాడు. దీక్షితులు గారు ఒక పదేళ్ళ క్రితం ప్రాపంచిక వ్యవహారాల్లో కుత్తుకబంటి మునిగిన వ్యక్తి. ఉన్నత సాంకేతిక విద్య అభ్యసించి, ప్రథమ స్థానంలో నిలిచి, పరిశ్రమ నడుపుతూ వ్యాపార కార్య కలాపాల్లో విరామమెరుగక శ్రమించినవాడు. గుడికి వెళ్ళినపుడు ఓ నమస్కారం సంధించటం తప్ప బహుశః భగవంతుని గూర్చి ఎక్కువగా ఆలోచించలేదు. కవితకు ఆమడ దూరం.

విధివశాత్తూ తీవ్ర అనారోగ్యానికి గురియై శారీరక వైకల్యాన్ని పొందారు. అప్పుడు పరిశ్రమకు స్వస్తిచెప్పి పరమాత్మను జీవిత పరమావధిగా స్వీకరించారు. అదిగో అప్పుడు ఆయన 'లోవెలుగు' ఉజ్జ్వలమైంది. ఇక

అనునిత్యమూ కవితా కృషీవలుడుగా బ్రతుకు సాగిస్తున్నారు. భగవద్గీత, సాయిచరిత్ర, గోదా చరిత్ర, దక్షిణామూర్తి స్తోత్రము – ఇలా ఎన్నో దివ్య గ్రంధాలను స్తోత్రాలను పద్య కవితలో పునఃసృష్టి చేశారు. ఇంకా చేస్తున్నారు. ఆ దైవ ప్రేరణ ఎంత బలవత్తరమైనదో గాని ఒకటి తరువాత మరొకటి 'కొట్టి పోస్తున్నారు'. ఆ దివ్య స్రవంతిలో ఇపుడీ కనకధారా స్తోత్రం వెలువడింది. ఆయన రచనలన్నీ దైవారాధనలో ఆయన అర్పించిన పూజా పుష్పాలే. ఆర్తి భరితాలే. సంపూర్ణ శరణాగతి సంభరితాలే. ఆ పరమాత్మ ఆయన మనస్సును, బుద్ధిని వశం చేసుకొని ఈ వ్యవసాయాన్ని నిరాటంకంగా, నిరవధికంగా కొనసాగిస్తున్నారు. అస్తు. అధికస్య అధికం ఫలం. వారికి, చదివిన వారికీ.

క. పురుషోత్తం
15.12.2007.
Regional Joint Director of
Higher Education (Retd.)

ముందుమాట

"సిరిగల వానికి చెల్లును
తరుణుల పదియారువేల తగపెండ్లాడన్"

అని సమర్థించాడు శ్రీనాధ కవిసార్వభౌముడు. నిజమే. డబ్బుంటే ఏం చేసినా చెల్లుతుంది. పేదవానికోపం పెదవికి చేటు. ఇలా ఎన్నెన్నో సామెతలద్వారా డబ్బులున్న వాడినే సమర్థించింది ఈ లోకం. కాని ఆ భోగమంతా ఆ శ్రీమహాలక్ష్మి కరుణ ఉన్నంత వరకే. మరి ఆవిడ కరుణ? ఆశ్రీహరి దయ ఉన్నంతవరకే.

"తిరిపెమున కిద్దరాండ్రా!" అని పరమేశ్వరునే అధిక్షేపించే పొగరుబోతులమీద ఆ శ్రీహరిదయ కలకాలం ఉండదు. శ్రీనాధుడు "ఎట్లు జెల్లింతుటంకంబు లేదు నూర్లు" అని వాపోయాడు పాపం చివరికి.

మరి పోతనగారు ఓరుగల్లులో హాలికుడై బ్రతికినా చివరికి శ్రీహరి దయతో నేటికీ ప్రతి తెలుగు పిల్లవాడి పెదవులపై ఉన్నాడు. "తల్లీ! నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్"....... అనని తెలుగు పిల్లవాడుండడు. ఉత్త సిరి మగసిరి పెంచుతుందేమో కాని, సిరివరుడైన శ్రీహరి కరుణ కలిగించదు. అందుకనే శ్రీమహాలక్ష్మిని వీక్షించమని ఆది శంకరులు ఈ కనక ధారా స్తోత్రంలో అడగటం లేదు. క్రీగంట ఓరగా చూడమని అంటున్నారు. ఎందుకంటే శ్రీహరి సరసన ఉన్న ఆ సరసజాక్షి అసలు చూపు హరిపైన మాత్రమే వుంటుంది. దీనులైన భక్తుల్ని క్రీగంట చూస్తుంది ఆ కరుణామయి. అదే చాలు కనక ధార కురవటానికి. సన్యాసి అయిన ఆది గురువు శంకర భగవత్పాదుల వారికి అసలు సిరులమ్మ ఓర చూపు ఎందుకు కావలసి వచ్చినట్లు?

అనగనగా ఒక వూళ్ళో కూటికి గతిలేని కటిక దరిద్రంతో బాధపడుతున్న ఒక ఇల్లాలుంది. ఆ ఊళ్ళో భిక్షకు వెళ్ళారు. శంకరాచార్యులవారు. అపరాహ్ణం వేళ. 'భవతి భిక్షాందేహి' అన్నారు స్వామి. ఆ స్త్రీ ఇంటి ముందు నిలబడి. కాని నిరుపేదరాలై పూటకి గడవక రోజూ దాదాపు

నిరాహారిగా బ్రతుకున్న ఆ 'బేల' తన వద్ద ఉన్న ఒకే ఒక ఉసిరికాయ ఆ శంకరునికిచ్చి స్వామీ ఏ విధంగానూ మీ క్షుద్బాధ తీర్చలేనని తెలిసినా అభాగ్యురాలను, అనాధను నిరుపేదను. ఇంతకంటే పెట్టలేని దరిద్రురాలిని, నిస్సహాయను, నన్ను క్షమించండి అన్నది.

తనకి ఆ ఉసిరిపండు అర్పించి ఆమె పస్తు ఉంటుందని తెలిసి శంకరులు బాధతో విలవిల్లాడిపోయారు. ఆయన నోటినుండి ఈ కనక ధారా స్తోత్రం వెలువడింది. శ్రీమహాలక్ష్మిని స్తుతించుతూ ఈ స్తోత్రం చెప్పారు శంకరాచార్యులు.

ప్రతి శ్లోకంలోనూ ఆయన ఆ తల్లిని అభ్యర్థించిన తీరు కఠిన హృదయులైన పురుషుల్నే కరిగిస్తుంది. ఇక నవనీతమూ, కుసుమ పేశలమైన తల్లి గుండెను కరిగించదా? కనీసం క్రీగంటితోనైనా చూచి కరుణించమన్నారు ఆ స్వామి. అప్పుడు ఆ బంగారు ఉసిరిపండ్లు కనకధారయై వర్షించినాయట. ఆ పేదరాలింట లక్ష్మితాండవించింది. దీనురాలి ఆర్తి

తీరింది. ఇంతకీ ఆదిశంకరులేం చేశారు. శ్రీమహాలక్ష్మికి మనస్సులోనే పాదాభివందనం చేసి, ఆ స్త్రీని ఆశీర్వదించి వేరే ఇంటికి కదిలిపోయారు. ఇది మన పెద్దలు కనక ధారా స్తోత్రం గురించి చెప్పిన వివరం.

కొన్ని వందల ఏళ్ళనుండి తరతరాలకి లభించిన కనక ధార ఇది. చదువంటే ఇంజినీరింగ్ లేదా మెడిసిన్ అనుకునే ఈ రోజుల్లో (40 ఏళ్ళ క్రితం నేనూ, ఆ భావనకే బలి అయిపోయాను) తెలుగు తల్లే 'చింకి గుడ్డలు' కట్టుకుని ఈ కథలోని బీదరాలి వలె ఇంకో శంకరుని కోసం చూస్తోంది. ఇక 'గీర్వాణం' గురించి చెప్పేదేముంది? అది మార్కుల కోసం పిల్లలు చదివే 'ఆంగ్ల సంస్కృతం' నేను ఎవరినీ తప్పు పట్టడం లేదు.

"శుక్లాంబరధరం విష్ణుం....." అనే తొలిదైవం గణేశ్వరుని ప్రార్థనకి అర్థం తెలిసిన వారు ఎంతమంది? కారణం, అది తెలుసుకోలేకపోతే రూపాయలలో నష్టం లేదు. అందుకని మన సంస్కృతం (నేను నాలాంటి వాళ్ళ గురించి చెబుతున్నాను సుమండీ) చట్టు

బండలయినట్లుంది, తెలుగు తెల్లవారినట్లుంది. భక్తి బద్దలయినట్లుంది. ఎంతనష్టం జరిగిపోయిందో చూడండి.

ఇప్పుడు భక్తి అంటే తెల్లవారు జామున టి.వి.లో చూపించే భక్తి ప్రబోధనలు వినడం, గుడికెళ్ళి టెంకాయ కొట్టడం, సామూహిక అభిషేకాలూ వ్రతాలూ పూజలూ ఆఖరికి పెళ్ళిళ్ళు చేయటం, టిక్కెట్లు కొనుక్కుని స్పెషల్ దర్శనాలు చేయడం. ఇలా అన్నీ రిజర్వేషన్ సర్వీసెస్. అమ్మానాన్నల్నిక్కడ రెడీమేడ్ బూడిద పాకెట్ చేసి కాశీలో గంగమ్మలో పోయటం (కలపటం కాదు). మనం ఎక్కడికి పోతున్నాం?

దేవస్థానం డబ్బుకోసం తిరుపతి అయ్యవారినే కునుకు తీయనివ్వడం లేదు. స్వామికే నిద్రలేకపోతే అమ్మవార్ల సంగతేమిటి? **We are bending rules of God for us.** దీనిమూల్యం తప్పక చెల్లించాల్సి ఉంటుంది. ఆ స్వామి ఏం చేస్తాడనుకునే మూర్ఖులకి ఒకరోజు తప్పక తెలుస్తుంది.

ఏది ఏమయినా, భక్తి కేవలం ప్రార్థనల వల్ల నిలబడదు. భక్తి వల్ల ప్రార్థనలు నిలబడతాయి. కాబట్టి మూలధనం భక్తే. ఆదిశంకరులకు అమ్మవారిమీద ఉన్న భక్తే కనకధార వర్షించింది. అంత భక్తి ఉన్నవారు మాత్రమే మహిమలు చూపగలరు.

ఇక పాఠ్యంలోకి వస్తే...... సనాతన ధర్మ ప్రాచుర్యానికి కంకణం కట్టుకున్న స్వామి శ్రీసుందర చైతన్యానందులు వెలువరించిన కనకధారా స్తోత్రము అనే చిన్న పుస్తకంలో ఆదిశంకరుల సంస్కృత శ్లోకాలను అర్థ తాత్పర్యాలే కాక అద్భుతమైన వ్యాఖ్యానం కూడ అందించారు.

భగవత్ కృపవల్ల అది చదివి, కలిగిన ఆనందం పద్యరూపం దాల్చి నాచేత ఈ ప్రయత్నం చేయించింది. సాధ్యమైనంత వరకు మూలంలో ఉన్న భావం యథాతథంగా వుంచటానికి శతథా ప్రయత్నించాను. కొన్నిచోట్ల బండి గాడితప్పిందని అనిపిస్తె పెద్దలు పెద్ద మనస్సుతో క్షమించాలి.

న్యాయంగా ఆది శంకరుల ఈ సంస్కృత శ్లోకాలకి 4 పాదాలుగల పద్యం సరిపోతుంది. రెండుమూడు చోట్ల అలా చేయగలిగాను. కాని తక్కిన చోట్ల పెద్ద వాక్యాలు (భావంలో సాధ్యమైనంత సారూప్యత చూపించటానికి) కూర్చటం వల్ల సీసపద్యం ఎన్నుకోక తప్పలేదు (నాకు). నాకు భాషమీద అంతగొప్ప 'పట్టు' లేదు. ఎలాగైనా తెలుగు పద్యంలో చెప్పాలని 'పట్టుదల' వుంది.

సరె. సీసపద్యం ఎన్నుకుంటే దాన్ని 'ఆటవలెది' తో గాని తేటగీతితో గాని ముగించాలి. నేను తేటగీతి నెన్నుకున్నాను. తేటగీతికి కావలసిన నాలుగు పాదాలు నా స్వంతంగా అమ్మవారిని స్తుతిస్తూ వ్రాశాను. మొదటి ప్రార్థనలో నేను వ్రాసిన తేటగీతి పద్యంలో చూపించాను. కాని ఆది శంకరుల కృతికి నా స్వంత పైత్యం ఎందుకా! అనిపించింది. అయితే ఇంకొక కనకధారాస్తవం పుస్తకంలో మూడు అదనపు శ్లోకాలు కనిపించాయి. ఇవి శ్రీలక్ష్మి స్తుతి శ్లోకాలు మరియు ఆదిశంకరుల వారి రచన. అవి ఏమంటే

1. నమోస్తు హేమాంబుజ పీఠికాయై
నమోస్తు భూమండల నాయికాయై
నమోస్తు దేవాది దయాపరాయై
నమోస్తు శార్ఙ్గాయుధ వల్లభాయై

2. నమోస్తు దేవ్యై భృగునందాయై
నమోస్తు విష్ణోరురసి స్థితాయై
నమోస్తు లక్ష్మ్యై కమలాలయాయై
నమోస్తు దామోదర వల్లభాయై

3. నమోస్తు కాంత్యై కమలేక్షణాయై
నమోస్తు భూత్యై భువన ప్రసూత్యై
నమోస్తు దేవాదిభిరర్చితాయై
నమోస్తు నందాత్మజ వల్లభాయై

పై మూడు శ్లోకాలకి 3 అనువాద తేటగీతి పద్యాలు అదే భావంతో కొద్దిగా మార్చి ఇంకా మూడు తేటగీతాలు చేశాను. అవి ఇలా వచ్చాయి.

తే॥ స్వర్ణ పద్మ పీఠికపైన జనని యామె
I నళిని భువనాల నేలెడి నాయికయ్యె
శౌరి శార్జగ వల్లభు సతియు తానె
పద్మ సురగణ వంద్యకు వందనములు

తా॥ బంగారు పద్మమను పీఠముపై నుండు తల్లియు నళినీ అని పేరున్న ఆమె భూమి మొదలైన భువనాల నేలెడి నాయిక శార్జగ పాణియైన భర్తకు ఆలి. దేవగణములచే పూజింపబడు పద్మకు నమస్కారములు.

తే॥ దేవి భృగు నందనగ ఈమె దీప్తి జెందె,
II విష్ణు హృదయ పీఠిక నేలు వెలది ఆయె
లక్ష్మి, దామోదరునికామె రాణి తాను
తల్లి కమలాలయకు జేతు వందనములు

తా॥ భృగు మహర్షి పుత్రియై ఆదేవి ప్రకాశించి శ్రీహరి హృదయ పీఠిక నాక్రమించు వనితారత్నమయ్యెను. లక్ష్మి దామోదరుని రాణి, కమలాలయయైన ఆ తల్లికి ఇవే నా వందనములు.

తే॥ నందనందనుడీమె కానందమొసగు
III దేవగణ సేవితయు నీమె భువన జనని
కాంత శ్రీకాంతునకు ఈమె కమలనేత్రి
జేరి మ్రొక్కెద నీమెకు శిరసు వంచి

తా॥ కమల నేత్రియైన ఈమెకు నందనందనుడైన శ్రీహరి ఆనందము కలిగించును. భువనాలకు తల్లియైన ఈమె దేవగణములచే సేవింపబడును. ఈ తల్లినాశ్రయించి శిరస్సు వంచి మ్రొక్కెదను.

తే॥ పుత్రియై భృగుమౌనిని బ్రోచెనీమె
IV శౌరి హృదయ వాసిని వాని నురముపైన
అలరి, దామోదరుని నారి ఏలు జగతి
అందుకొనును పద్మాలయ వందనములు.

తా॥ ఆ పద్మాలయ భృగుమహర్షి కుమార్తె. ఆమె శౌరి హృదయ వాసిని. ఆయన వక్షస్థలమును ఆక్రమించిన ఈమె దామోదరుని సతియై భువనము పాలించును. ఆ తల్లికి నా వందనములు.

తే॥ ఆయెనా నందసూనుడు ఆమె విభుడు
V దేవతలు మ్రొక్కు ఈమెకు ఎవరు సాటి?
మాధవుని రాణి ఈతల్లి పద్మనయన
శిరసు వంచి మ్రొక్కెదనేడు చేసి వినుతి

తా॥ నందకుమారుడైన శ్రీహరి ఈమె భర్త. నిత్యము దేవతలే పూజించు ఈమెకు సాటి ఎవరున్నారు? మాధవునిదేవేరి అయిన ఈ తల్లి పద్మలోచని శిరసు వంచి నమస్కరించి విన్నపము చెప్పెదను.

తే॥ పైడి పద్మపు పీఠికపైన నెక్కి
VI జగము లేలెడి నాయిక, జనని యామె
లక్ష్మిశార్జగవల్లభు రమణి అనగ
ఇందిరకు దేవవంద్యకు వందనములు.

తా॥ స్వర్ణ కమలమను పీఠము నధిరోహించి శ్రీలక్ష్మి జగములను పాలించు నాయిక, అని ప్రసిద్ధి చెందెను. శార్జగవల్లభుడైన శ్రీహరి అర్ధాంగియైన దేవి ఇందిర. దేవతలు సేవించే ఆమెకు నమస్కారములు.

వీటిని ఒక్కొక్కటి జోడించి సీసపద్యములు పూర్తిచేసి ఆది శంకరుల స్తోత్రానికి అన్యాయం చేయలేదని తృప్తి చెందాను. దీనినవధరించండి.

ప్రార్థన

శ్లో॥ వన్దేవన్దారు మన్దార మిన్దిరానన్ద కన్దలమ్ ।
అమన్దానన్ద సన్దోహ బన్ధురమ్ సిన్ధురాననమ్ ॥

కం॥ శ్రీహరిని కొంగు కొసలో
ఊహాతీతంబదైన యుజ్జ్వలరీతిన్
ఓహో! అనగా వనితలు
మోహిని! శ్రీలక్ష్మి, తల్లి, ముడివేసెగదా!

కం॥ మగసిరిగల పతియురమున
నెగడెడి ఆ సిరికి మగని నీరజనాభున్
ఖగరాజ వరదు గొలుతును
నగధరుడా నల్లనయ్య నను బ్రోచుటకై

కం॥ విని విని విసుగని అనునని
మనమున తన నామమేను మననము జేతున్
తనయుని వినతిది వినుమను
ననుగొనమను నాగశయను నారీ! నళినీ!

తే॥ కనకధారాస్తవంబిది కరుణ గొనుము
హరిని, భోగీంద్రశయనుని అనవరతము
కొలుచు వారల నార్తుల నిలుపవమ్మ!
నీరజాలయ! కీర్తింతు నిన్ను తల్లి!

శా॥ వైకుంఠంబది నిత్యమాలయముగా
భాసిల్లు శ్రీలక్ష్మి! ఆ
రాకా చంద్రుని వంటి మోము ప్రభలున్
రాజిల్ల దేదీప్యమై
చేకూర్చంగ జగాన 'శాంతి', నిలువన్
చేదోడు వాదోడుగా
నీకేసాధ్యము పద్మనాభు సుదతీ! నీ ఆజ్ఞ
కడ్డుండునా?

చం॥ఉసిరిక పండు దానమిడి ఊరట జెందని
'బేల' జూచితా
నసదృశలీల నీస్తవము ఆ గురు
శంకరుడిట్లు చెప్పె ఆ
ఉసిరిక పండ్ల వర్షమయి పుత్తడి రాలెను,
విష్ణు దేవునిన్
కొసనెరజూపులన్ వలచు కోమలి లక్ష్మికి
విన్నపంబయెన్.

ఆ॥ అమ్మ లక్ష్మి తాను అరుదెంచు నెట్లన్న
తేలికైన విధము తెలుపుచుంటి
మున్ను పెద్దలంత ముదముగా చెప్పినా
'పిదప బుద్దులొచ్చి' విడిచినాము

ఉ॥ ముంగిట ముగ్గులేయవలె, మోదము మీరగ తేనె పల్కులన్
అంగన మాటలాడవలె, అంగజు నార్తిని దీర్చి ముద్దుగా
'బంగరు భామ' అంచుపతి వాని మనంబున సంతసించగా
ప్రాంగణమున్ మనంబు తను భాసిలనుంచగ వోలె లక్ష్మియై.

అంకితం

ఓ శ్రీమన్నారాయణా! ఇందిరా రమణా!

ఉ॥ ఆశలు లేవు, సంబరములన్నవి ఇంచుక
యైనలేవు, యే
పాశము లేదు, మచ్చరపు భావన లేదిక
బూని వెంటనే
నాశనమున్ యొనర్పుమయ నాదగు
'క్రోధము' నాకు లొంగకన్
నీ శరణంబు జొచ్చితిని నీకిది అంకిత
మిచ్చి శ్రీహరీ!

కనకధారా స్తోత్రము

1. శ్లో॥

అంగం హరేః పులకభూషణ మాశ్రయంతీ
భృంగాంగనేవ ముకుళాభరణం తమాలమ్
అంగీకృతాఖిల విభూతి రపాంగలీలా
మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః

సీ॥ చిగురించి పూయు కానుగ వృక్షమున్ జేరి
ఆడతుమ్మెదలెట్లు ఆశ్రయించు
నాతీరు పులకించి ఆనంద వివశుడౌ
హరి యెద పానుపు నాక్రమించు
ఐశ్వర్యములకెల్ల ఆలయంబౌ తల్లి
మంగళ దేవత మాత లక్ష్మి
చూచినన్ క్రీగంట శుభములు మేలౌను
మంగళం బిడు కదా మాత చూపె

తే॥ నందనందనుడీమె కానందమొసగు
దేవగణ సేవితయు నీమె భువన జనని
కాంత శ్రీకాంతునకు ఈమె కమల నేత్రి
జేరి మ్రొక్కెదనీమెకు శిరసు వంచి

తా॥ చిగురించి పుష్పించిన కానుగ చెట్టును ఆశ్రయించిన ఆడ తుమ్మెదల రీతి పులకించి సంతోష పరవశుడైన శ్రీహరి హృదయ సీమను ఆక్రమించి యుండెడిది, సకలైశ్వర్యములకు స్థానమైన మాత మంగళ దేవతయైన శ్రీలక్ష్మి క్రీగంట చూచినా చాలును, ఆ చూపు మంచి శుభములు తెస్తుంది. మాత చూపే మంగళ ప్రదము కదా! కమల నేత్రియైన ఈమెకు నందనందనుడైన శ్రీహరి ఆనందము కలిగించును. భువనాలకు తల్లియైన ఈమె దేవగణములచే సేవింపబడును. ఈతల్లి నాశ్రయించి శిరస్సు వంచి మ్రొక్కెదను.

2 శ్లో॥

ముగ్ధాముహు ర్విదధతీ వదనే మురారేః
ప్రేమత్రపా ప్రణిహితాని గతాగతాని
మాలా దృశోర్మధుకరీవ మహోత్పలేయా
సామే శ్రియం దిశతు సాగర సంభవాయాః

సీ॥ సాగర పుత్రికయగు శ్రీమహాలక్ష్మి
సుందరమైనట్టి చూపులెపుడు
జంటగా ప్రేమతో శౌరినే వీక్షించు
ఆడుతుమ్మెద యెట్లు అరయు గలువ
హరినొక్క పరిగాంచ ఆత్రంబు హెచ్చగా
ముందుకూ వెనుకకూ ముదిత తిరుగు
దేవి క్రీగంటితో తిలకించినన్ చాలు
ఐశ్వర్య మిడుగాక అమ్మచూపు

తే॥ పుత్రియై భృగు మౌనిని బ్రోచెనీమె
శౌరి హృదయవాసిని వాని యురముపైన
అలరి దామోదరుని నారి ఏలు జగతి
అందుకొనుము పద్మాలయ వందనములు.

తా॥ సాగర తనయ ఇయిన శ్రీమహాలక్ష్మి యొక్క సుందరమైన చూపులు ఎప్పుడూ, ఆడు తుమ్మెద కలువను చూచినట్లు ప్రేమతో జంటగా శ్రీమహా విష్ణువునే చూస్తుంటాయి. కుతూహలం హెచ్చయి శ్రీహరిని ఒక్కమారు చూడాలని ఆమె ముందుకు వెనుకకు తిరుగుతుంటుంది. ఆ సమయంలో ఆదేవి క్రీగంటితో నైనా ఒక్కసారి చూస్తే సర్వైశ్వర్యములూ ఆ చూపువల్ల కలుగుగాక.

ఆ పద్మాలయ భృగుమహర్షికి కుమార్తె. శౌరి హృదయ వాసినియై ఆయన వక్షస్థలమును ఆక్రమించిన ఈమె దామోదరుని సతియై భువనము పాలించును. ఆ తల్లికి నా వందనము.

3 శ్లో॥

విశ్వామరేంద్ర పదవిభ్రమ దాన దక్ష
మానందహేతు రధికం మురవిద్విషోపి
ఈషన్ని షీదతు మయి క్షణమీక్షణార్థ
మిందీవరోదర సహోదర మిందిరాయాః

సీ॥ శ్రీలక్ష్మి కడగంటి శ్రేష్ఠమౌ ఆచూపు
నీలోత్పలములలో వెలయు కాంతి
సరితూగు చుండును, సర్వదేవతలకు
శ్రేష్ఠపదంబీయు శ్రీహరియును
శ్రీమహావిష్ణుకే చేకూర్చు నద్భుత
ఆనందమెంతయో ఆమెచూపు
క్షణకాల మైనను కలికి చూచెడి చూపు
నిలిచినాపైననన్ నిలుపు గాక!

తే॥ ఆయెనా నందసూనుడు ఆమె విభుడు
దేవతలు మ్రొక్కు ఈమెకు ఎవరు సాటి?
మాధవుని రాణి ఈతల్లి పద్మనయన
శిరసు వంచి మ్రొక్కెద నేడు చేసి వినుతి

తా॥ శ్రీమహాలక్ష్మి యొక్క శ్రేష్ఠమైన ఆ ఓరచూపు నల్లకలువలతో సమానమైన కాంతి కలిగియుండును. దేవతలందరికి ఉన్నతమైన స్థితినీయ గలిగినది ఆశ్రీహరే. ఆశ్రీమహావిష్ణువునకే అద్భుతానందము ఎంతో (అధికముగా) ఆమె చూపు కలిగించును. ఒక్క క్షణకాలమైనా ఆమె కడగంటి చూపునాపై నిలిచి నన్ను రక్షించుగాక!

నందకుమారుడైన శ్రీహరి ఈమె భర్త. నిత్యము దేవతలే పూజించు ఈమెకు సాటి ఎవరున్నారు? మాధవుని దేవేరి అయిన ఈ తల్లికి పద్మలోచనికి శిరసువంచి నమస్కరించి విన్నపము చెప్పెదను.

4శ్లో॥

ఆ మీలితాక్ష మధిగమ్య ముదా ముకుంద
మానందకంద మనిమేష మనంగతంత్రమ్
ఆకేరక స్థిత కనీనిక పక్ష్మ నేత్రం
భూత్యై భవేన్మమ భుజంగ శయాంగనాయాః

సీ॥ మన్మథ ప్రేరితున్ మాధవున్ అరమోడ్పు
నయనాల స్వామి నానంద కరుని
ఇనుమడించిన ప్రేమ కనిపించ మోమున
అనిమేషయై సిగ్గు అతిశయించ
అరమోడ్పు కన్నుల అంచున కనుపాప
చేర్చి దర్శించెడి శేషశయును
అర్ధాంగి శ్రీలక్ష్మి ఐశ్వర్య మిడుగాక
దృష్టినాపై నిల్పి దివ్యముగను

తే॥ నందనందనుడీమె కానందమొసగు
దేవగణసేవితయు నీమె భువనజనని
కాంత శ్రీకాంతునకు ఈమె కమల నేత్రి
జేరి మ్రొక్కెదనీమెకు శిరసు వంచి

తా॥ శ్రీమన్నారాయణుడు కామదేవుడైన మన్మథునిచే ప్రేరేపింపబడినవాడై అర్ధనిమీలిత నేత్రాలతో నున్న ఆనంద కరుడైన స్వామి. అధికమైన ప్రేమ ముఖములో కనిపించుచుండగా, రెప్పవాల్చకుండా సిగ్గుపడుతూ కూడ అరమోడ్పు కన్నుల కొసలలో కనుపాపలు నిలిపి చూచుచున్నట్టి, శేషశాయి అర్ధాంగియౌ శ్రీలక్ష్మి దివ్యమైన విధముగా ఐశ్వర్య ప్రదాయిని అయిన ఆ తల్లి దృష్టి నాపై నిలిపి (క్షణకాలమైన) నన్ను చూచుగాక.

కమలనేత్రియైన ఈమెకు నందనందనుడైన శ్రీహరి ఆనందము కలిగించును. భువనాలకు తల్లియైన ఈమె దేవగణములచే సేవింపబడును. ఈ తల్లి నాశ్రయించి శిరస్సు వంచి మ్రొక్కెదను.

5శ్లో॥ **బాహ్వంతరే మురజితః శ్రితకౌస్తుభే యా**
హారావలీవ హరినీలమయీ విభాతి
కామప్రదా భగవతోపి కటాక్షమాలా
కల్యాణమావహతు మే కమలాలయాయాః

సీ॥ మధుసూదనుండైన మహిమాన్వితుడు హరి
వక్షస్థలిన్ కౌస్తుభమ్ము మెరయు
శ్రీమహావిష్ణుని శ్రేష్ఠమౌ ఉరముపై
ఇంద్రనీలద్యుతి యొనయు రీతి
శ్రీలక్ష్మి క్రీగంటి వెలుగుల ఆచూపు
భగవాను కామనల్ బాపగలుగు
అటువంటి 'సిరి' కమలాలయ కడగంటి
చూపు నాకిడు గాక శుభములన్ని

తే॥ పుత్రియై భృగు మౌనిని బ్రోచెనీమె
శౌరి హృదయవాసిని వాని నురముపైన
అలరి దామోదరుని నారి ఏలుజగతి
అందుకొనును పద్మాలయ వందనములు

తా॥ శ్రీమన్నారాయణుడు మహిమకల మధుసూదనుడు ఆయన వక్షస్థలమున కౌస్తుభము అను దివ్యరత్నము మెరుస్తుంటుంది. ఆ శ్రీహరి ఉన్నతమైన ఉరముపై ఇంద్రనీలమణి కాంతుల వలె శ్రీమహాలక్ష్మి క్రీగంటి చూపుల వెలుగు పరివేష్టించి ఉంటుంది. ఆచూపు భగవానుడైన శ్రీకాంతుని కోరికలను తీర్చునదిగా ఉంటుంది. సిరి, పద్మాసిని అయిన ఆతల్లి కడగంటి చూపు నాకు సర్వశుభములను ప్రసాదించుగాక.

పద్మాలయ! భృగుమహర్షికి కుమార్తె. శౌరి హృదయ వాసినియై ఆయన వక్షస్థలమును ఆక్రమించిన ఈమె దామోదరుని సతియై భువనము పాలించును. ఆ తల్లికి నా వందనము.

6శ్లో॥

కాలాంబుదాలి లలితోరసి కైటభారేః
ధారా ధరే స్ఫురతి యా తటిదంగ నేవ
మాతుస్సమస్త జగతాం మహనీయ మూర్తిః
భద్రాని మే దిశతు భార్గవనందనాయాః

సీ॥ కైటభు శత్రువైనటువంటి శ్రీహరి
కారుమేఘంబంటి ఉరముపైన
మేఘాల మెరిసెడి మెరుపు తీగెను బోలి
భాసించు శ్రీకాంతుపత్ని తాను
అటువంటి భృగుపుత్రి ఆ జగన్మాతయే
శ్రీమహాలక్ష్మి విశిష్టమైన
అద్భుతరూపము అమరించు నాకింక
సర్వ శుభమ్ములన్ జరుపు గాక

తే॥ ఆయె నా నందసూనుడు ఆమె విభుడు
దేవతలు మ్రొక్కు ఈమెకు ఎవరు సాటి?
మాధవుని రాణి ఈ తల్లి పద్మనయన
శిరసు వంచి మ్రొక్కెద నేడు చేసి వినుతి.

తా॥ కైటభాసురుని శత్రువైన శ్రీహరియొక్క కారు మేఘం వంటి వక్షస్థలంపై మేఘాలలో మెరిసే విద్యుల్లతలా యున్నది శ్రీకాంతుని రమణియైన శ్రీలక్ష్మి అటువంటి దేవి, భృగు పుత్రికయైన జగన్మాత శ్రీలక్ష్మి విశిష్టమైన అద్భుత రూపము సర్వ శుభములు నాకు అమర జేయును గాక.

నందకుమారుడైన శ్రీహరి ఈమెభర్త.నిత్యము దేవతలే పూజించు ఈమెకు సాటి ఎవరున్నారు? మాధవుని దేవేరి అయిన ఈతల్లి పద్మలోచనికి శిరసు వంచి నమస్కరించి విన్నపము చెప్పెదను.

7శ్లో॥ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావత్
మాంగల్యభాజి మధుమాథిని మన్మథేన
మయ్యాపతేత్తదిహ మంథర మీక్షణార్థం
మందాలసం చ మకరాలయ కన్యకాయాః

సీ॥ ఏదేవి క్రీగంట ఇంపుగా జూడంగ
శుభములు పెక్కు ఆచూపు ఇచ్చు?
మంగళాలయుడైన మాధవుడీ సృష్టి
జేయ కోర్కెవ్వరి చేత గలిగె?
సర్వజగంబులన్ శౌరి తాన్ పాలింప
బూను కారణము ఏ ఉవిద ఆయె?
అటువంటి శ్రీలక్ష్మి అతిమందమౌ ఓర
చూపు మెల్లగ మాకు సోకు గాక!

తే॥ స్వర్ణ పద్మ పీఠికపైన జనని యామె,
నళిని భువనాల నేలెడి నాయికయ్యె
శౌరి శార్జగ వల్లభ సతియు తానె
పద్మ, సురగణ వంద్యకు వందనములు

తా॥ ఏదేవి క్రీగంటితో ఇంపుగా చూస్తె లెక్కలేనన్ని శుభములను ఆ చూపు కల్పిస్తుందో, అన్ని మంగళములకు కారకుడైన శ్రీహరి సృష్టి చేయుటకు కోర్కె ఎవరి చేత కలుగుతున్నదో, శ్రీమహావిష్ణువు తాను జగములన్ని పరిపాలించ పూనుకొనుటకు ఏ భామకారణమైనదో, అటువంటి శ్రీమహాలక్ష్మి మందమైన ఓరచూపు నెమ్మదిగా మాకు కలుగుగాక అనగా మాపై బడును గాక.

బంగారు పద్మమను పీఠముపై నుండు తల్లి నళిని, భూమి మొదలైన భువనాల నేలెడి నాయిక. శార్జగ పాణియైన భర్తకు ఆలి. దేవగణములచే పూజింపబడు పద్మాలయకు నమస్కారములు.

8.శ్లో॥ దద్యాద్దయానుపవనో ద్రవిణాంబుధారా
మస్మిన్నకించన విహంగశిశౌ విషణ్ణే
దుష్కర్మ ఘర్మ మపనీయ చిరాయ దూరం
నారాయణ ప్రణయినీ నయనాంబువాహః

సీ॥ గాలి వీచిన మేఘమాల వర్షించుచు
పసి చాతకముల తాపము హరించు
'నేను' దుష్కర్మచే నీచ పాపంబను
చెమట కంపుతొ బాధ చెందు చుంటి
నారాయణుని ప్రియ, నయన మేఘములు నా
దారిద్ర్య దుఃఖంపు తపన బాప
ద్రవిణం బనే వాన తాపంబు తొలగించి
ఎనలేని తృప్తి నాకీయు గాక!

తే॥ దేవి! భృగు నందనగ ఈమె దీప్తి జెంద
విష్ణు హృదయ పీఠికనేలు వెలది యామె
లక్ష్మి, దామోదరుని కామె రాణి అయ్యె
తల్లి, కమలాలయకు నాదు దండములివె.

తా॥ చల్లటిగాలి సోకిన మేఘాలు వర్షించి చాతక పక్షిపిల్ల తాపమును హరించును. నేను నీచమైన పాపములనే దుష్కర్మలను చెమట కంపుతో బాధ నొందుతున్నాను. నారాయణుని ప్రియురాలైన లక్ష్మీదేవి యొక్క నయన మేఘాలు దారిద్ర్యమనే దుఃఖముయొక్క తపనను తొలగించి ఎనలేని తృప్తి, నాకొసగును గాక!

భృగు మహర్షి పుత్రియైన దేవిగా ప్రకాశించి, శ్రీహరి హృదయ పీఠిక నాక్రమించు వనితారత్నమయిన లక్ష్మి ఆ దామోదరుని రాణి. ఆ తల్లి కమలవాసిని. ఆమెకు నా వందనములు.

9శ్లో॥

ఇష్టా విశిష్టమతయోపి యయా దయార్ద్ర
దృష్ట్యా స్త్రివిష్టప పదం సులభం భజంతే
దృష్టిః ప్రహృష్ట కమలోదర దీప్తిరిష్టాం
పుష్టిం కృషీష్ట మమ పుష్కరా విష్టరాయాః

సీ॥ ఇష్టా విశిష్ట విహిత కర్మములయందు
ఆ శక్తిహీనులు అయినగాని
క్రీగంటి చూపులు తగిలిన తోడనే
ఏదేవి అవలీల నీయ గలుగు
త్రైలోక్య పదవి ఆదేవి పద్మాసని
పద్మకాంతులతోటి ప్రజ్వరిల్లు
క్రీగంటి చూపుతో కేశవు ప్రేయసి
సిరులిచ్చి కోర్కెలన్ నెరపుగాక!

తే॥ పైడి పద్మపు పీఠికపైన నెక్కి
జగము లేలెడి నాయిక, జనని యామె
లక్ష్మిశౌర్‌జగవల్లభు రమణి అనగ
ఇందిరకు దేవ వంద్యకు వందనములు.

తా॥ ఇష్టాపూర్తి కర్మలు చేయుటకు అశక్తులైన గలవారికి అయినా, ఏదేవి క్రీగంటి చూపులు సోకినంత మాత్రాన త్రిలోకాధిపత్యం లభిస్తుందో ఆ దేవి పద్మాసని పద్మముల కాంతితో వెలిగిపోతుంటుంది. కేశవుని ప్రియురాలైన ఆమె క్రీగంటి చూపుతో సిరులొసగి నా కోర్కెలు తీర్చును గాక.

స్వర్ణకమలమను పీఠము నధిరోహించి శ్రీలక్ష్మి జగములను పాలించు నాయిక, తల్లి అని ప్రసిద్ధి చెందినది. శార్‌జగవల్లభుడైన శ్రీహరి అర్ధాంగి ఈదేవి. ఇందిర దేవతలు సేవించెడి ఆ తల్లికి నమస్కారములు.

10శ్లో॥

గీర్దేవ తేతి గరుడధ్వజ సుందరీతి
శాకంభరీతి శశిశేఖర వల్లభేతి
సృష్టిస్థితి ప్రళయకేళిషు సంస్థితాయై
తస్యై నమ స్త్రిభువనైక గురో స్తరుణ్యై

సీ॥ పరమేష్ఠి పత్నీ గీర్వాణియై ఆమాత
సృష్ఠికార్యము, తొల్లి, చేసె తాను
గరుడ ధ్వజుని దేవిగా మారి లక్ష్మియై
స్థితిని జేసె జగంబు సేమమరయ
శంకరు రాజ్ఞియౌ శాకంభరియు తానె
జగములు లయమొంద జరుపు తల్లి
ముగ్గురమ్మలకు తాన్ మూలపుటమ్మయై
'ఆది గురువు' హరి అతివ ఆయె

తే॥ ఆయె నా నందసూనుండు ఆమె విభుడు
దేవతలు మ్రొక్కు ఈమెకు ఎవరు సాటి?
మాధవుని రాణి ఈ తల్లి పద్మనయన
శిరసువంచి మ్రొక్కెద నేడు చేసి వినుతి

తా॥ బ్రహ్మదేవుని పత్నియైన సరస్వతి రూపమున ఆ తల్లి సృష్ఠి జరుపుచుండును. గరుడధ్వజుడైన శ్రీమహా విష్ణువుని భార్య శ్రీదేవిగా ఆ తల్లి జగంబులను నిర్వహించి పోషించు చుండెను. శంకరుని రాణి శాకంభరిగా ఆ అమ్మ లయకార్యమును (నాశనమును) చేయుచుండెను. తానే ఆ ముగ్గురమ్మలకు మూలపుటమ్మ అయిన శ్రీమహాలక్ష్మిగా శ్రీహరి, ఆది గురువు అయిన శ్రీమన్నారాయణుని స్త్రీ అయ్యెను.

నందకుమారుడైన శ్రీహరి ఈమె భర్త. నిత్యము దేవతలే పూజించు ఈమెకు సాటి ఎవరున్నారు? మాధవుని దేవేరి అయిన ఈ తల్లి పద్మలోచని శిరసువంచి నమస్కరించి విన్నపము చెప్పెదను.

11శ్లో॥

శ్రుత్యైనమోస్తు శుభకర్మ ఫలప్రసూత్యై
రత్యైనమోస్తు రమణీయ గుణార్ణవాయై
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై

సీ॥ శుభకర్మ ఫలముగా శోభిల్లు హేతువౌ
వేదరూపిణి లక్ష్మికిదె నమోస్తు
కూరిమి దయవంటి గుణముల కడలియౌ
ఆదేవి రతిరూపి కిదె నమోస్తు
శతపత్ర పద్మంబు చక్కని వాసమౌ
ముదిత శ్రీకాంతకు ఇదె నమోస్తు
పురుషోత్తముని పత్ని పుష్టిదేవిగ జొక్కు
శ్రీదేవి తల్లికి ఇదె నమోస్తు

తే॥ స్వర్ణ పద్మ పీఠికపైన జనని యామె
నళిని, భువనాల నేలెడి నాయికయ్యె
శౌరి శార్ఙగవల్లభు సతియు తానె
పద్మ, సురగణ వంద్యకు వందనములు.

తా॥ శుభకర్మముల సత్ఫలితముగా వెలుగొందు కారణ భూతురాలయిన వేదరూపిణి అయిన లక్ష్మీదేవికి ఇవే నమస్కారములు. ప్రేమ, దయవంటి సుగుణముల సముద్రమువంటి ఆ రతీదేవి రూపిణికి ఇవే నానమస్కారములు. శతపత్రదళ పద్మ నివాసియైన శ్రీహరికాంతకు నమస్కారములు. శ్రీమన్నారాయణుని పత్ని పుష్టిదేవిగా ప్రసిద్ధమైన ఆ శ్రీమహాలక్ష్మికి నమస్కారములు.

బంగారు పద్మమను పీఠముపైనుండు తల్లి ఆ నళిని భూమి మొదలైన భువనాల నేలెడి నాయిక శార్ఙగపాణియైన భర్తకు ఆలి. దేవగణములచే పూజింపబడు పద్మాలయకు నమస్కారములు.

12శ్లో॥

నమోస్తు నాళీక నిభాననాయై
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై
నమోస్తు సోమామృత సోదరాయై
నమోస్తు నారాయణ వల్లభాయై

ఉ॥ వందనమౌను గాక ఇక పద్మనివాసిని
దేవి లక్ష్మికిన్
వందనమౌను గాక తను పాల్కడలిన్
జనియించు భామకున్
వందనమౌనుగా కలువ బాంధవుతో
సుధతోడ బుట్టుకున్
వందనమౌను గాక హరివల్లభుడై జత
నుండు దేవికిన్

తా॥ పద్మాలయ అయిన ఆ లక్ష్మీ దేవికి నమస్కారములు. పాల సముద్రమున జన్మించిన స్త్రీ రత్నమైన ఆ తల్లికి నమస్కారములు. కలువ బాంధవుడైన చంద్రునికి, అమృతమునకు తోబుట్టువయిన ఆ దేవికి నమస్కారములు. శ్రీమహావిష్ణువు భర్తయై తోడుగా ఉండు శ్రీదేవికి నమస్కారములు.

13శ్లో॥

సంపత్కరాణి సకలేంద్రియ నందనాని
సామ్రాజ్యదాన నిరతాని సరోరుహాక్షీ
త్వద్వందనానిదురితా హరణోద్యతాని
మామేవ మాత రనిశం కలయంతు మాన్యే

సీ॥ పూజ్యురాలా తల్లి, పురుషోత్తముని రాణి
నిఖిల వంద్యకు జేతు నేడు వినతి,
సర్వేంద్రియమ్ములన్ సంతృప్తి పరచంగ
సర్వసంపదలిచ్చు జనని తాను

రాజ్యాధిపత్యంపు లాభమ్ము నొసగును
పాప నిర్మూలనా ప్రాప్తి జరుపు
వందనంబిటు జేతు పద్మాక్షికిన్ సదా
నను పవిత్రుని జేయ వినతి జేతు

తే॥ పుత్రియై భృగు మౌనిని బ్రోచె నామె
"శౌరి హృదయ వాసిని వాని నురముపైన
అలరి దామోదరుని నారి ఏలుజగతి"
అందుకొనును పద్మాలయ వందనములు.

తా॥ పూజ్యురాలైన ఆజనని పురుషోత్తముని రాణి, నిఖిలవంద్యా నానమస్కారములు. ఆ దేవి సర్వ ఇంద్రియములను సంతృప్తి పరుచును. సర్వ సంపదలొసంగును. రాజ్యాధిపత్యము వంటి లాభములొసంగును. పాపములను నిర్మూలించును. ఆ తల్లికి నా నమస్కారములు. నన్ను పవిత్రుని జేయుగాక.

పద్మాలయ భృగుమహర్షికి కుమార్తె. శౌరి హృదయ వాసినియై ఆయన వక్షస్థలమును ఆక్రమించిన ఈమె దామోదరుని సతియై భువనము పాలించును. ఆ పద్మాలయ వందనము స్వీకరించును గాక.

14శ్లో॥

యత్కటాక్ష సముపాసనా విధిః
సేవకస్య సకలార్థ సంపదః
సంతనోతి వచనాంగ మానసైః
త్వాం మురారి హృదయేశ్వరీం భజే.

ఉ॥ ఎవ్వరి వీక్షణంబు కృప ఇంచుక సోకిన దేవి
భక్తులౌ
అవ్వనితా వధూటి సిరి, ఆమె యొసంగును
సర్వసంపదల్

జవ్వని శ్రీసతిన్ హృదయ సౌధమునందున
నిల్పు విష్ణుడున్
ముప్విధి శుద్ధి గొల్చెదను ముప్పిరి గొన్న ముదంబు
తో రమన్

తా॥ ఓ తల్లి శ్రీదేవి కటాక్ష వీక్షణము సోకినంత మాత్రాన భక్తులై ఎల్ల సంపదలు అనంతముగా సమకూర్చును. ఆశ్రీహరే స్వయముగా ఆమెను లేగొమ్మగా తన హృదయ సౌధంలో ప్రీతితో నిలుపుకొనెను. త్రికరణ శుద్ధిగా ఇనుమడించిన ఆనందముతో ఆరమాదేవిని భజించెదను.

15 శ్లో॥

నరసిజనయనే సరోజ హస్తే
ధవళతరాం శుక గంధమాల్యశోభే
భగవతి హరివల్లభే మనోజ్ఞే
త్రిభువన భూతి కరి ప్రసీద మహ్యమ్.

చం॥ సరసిజలోచనీ! జలజ జాత! సరోరుహ
హస్త ధారిణీ!
వరధవళద్యుతిన్ చెలగు వస్త్రము, గంధము,
పూలమాలలన్
విరివిగ దాల్చు, ఓ హరికి ప్రేయసి వల్లభి!
హేమనోజ్ఞ నన్
కరుణతొ మూడు లోకముల కల్గెడి
సంపదలిచ్చి బ్రోవవే.

తా॥ ఓ పద్మాలయా! పద్మ సంభవీ! పద్మహస్తా! గొప్ప ధవళ కాంతులతో వెలుగొందు వస్త్రములు, గంధము, పూలమాలలు సమృద్ధిగా ధరించు ఓహరిప్రియా! హరివల్లభీ! ఓ మనోజ్ఞా! (నన్ను) ముల్లోకములలో గల సంపదలిచ్చి దయతో కాపాడుము.

16శ్లో ॥

దిగ్ఘస్తిభిః కనక కుంభ ముఖావసృష్ట
స్వర్వాహినీ విమలచారు జలాప్లుతాంగీమ్
ప్రాత ర్నమామి జగతాం జననీ మశేష
లోకాధినాథ గృహిణీ మమృతాబ్ధి పుత్రీమ్

సీ॥ దిక్కులు మోసెడి దిగ్గజంబులు స్వర్ణ
కలశాల నాకాశ గంగదెచ్చి
అమ్మ శరీరంబు నభిషేకమున్ జేయ
శ్రీమహాలక్ష్మియు చెలగు చుండు
సర్వలోక జనని, సర్వలోకాధిపు
డౌ విష్ణుమూర్తికి తగిన భామ.
క్షీరాబ్ధి పుత్రికి, తరుణి శ్రీదేవికి
ప్రాతః సమయమున వందనమిది

తే॥ నందనందనుడీమె కానందమొసగు
దేవగణ సేవితయు నీమె భువన జనని
కాంత శ్రీకాంతునకు ఈమె కమలనేత్రి
జేరి మ్రొక్కెదనీమెకు శిరసువంచి

తా॥ అష్ట దిక్కులను మోయుచున్న ఎనిమిది గొప్ప ఏనుగులు బంగారు కలశాలలో ఆకాశ గంగను తెచ్చి ఆ తల్లి శరీరము నభిషేకించు చుండగా ఆ శ్రీమహాలక్ష్మి శోభించు చుండును. సర్వ లోకములకు జనని, సర్వ లోకాధిపతి శ్రీమహావిష్ణువు భార్య, క్షీర సాగర పుత్రిక, స్త్రీ రత్నమైన ఆ శ్రీదేవికి ప్రాతః కాలమున (నేను) జేయు వందనము ఇదే.

కమల నేత్రియైన ఈమెకు నందనందనుడైన శ్రీహరి ఆనందము కలిగించును. భువనాలకు తల్లియైన ఈమె దేవగణములచే సేవింపబడును. ఈ తల్లి నాశ్రయించి శిరస్సు వంచి మ్రొక్కెదను.

17 శ్లో॥

కమలే కమలాక్ష వల్లభే త్వం
కరుణాపూర తరంగితై రపాంగైః
అవలోకయ మా మకించనానాం
ప్రథమం పాత్రమ కృత్రిమం దయాయాః

సీ॥ కమలాక్షు ప్రియురాల! కమల! ఓ శ్రీదేవి,
కనుము నన్నొకపరి కరుణ బూని
నేదరిద్రులలోన నిలుతును ప్రథముడై
నేననర్హుడగాను నీదు కృపకు
నీదయా వారాహినీ తరంగములలో
తేలియాడెద నమ్మ! దీవెనిమ్మ!
క్రీగంట నను జూచి కృపజూపి కాపాడు
మోయమ్మ! సిరులెల్లయున్న యమ్మ!

తే॥ పైడి పద్మపు పీఠికపైన నెక్కి
జగములేలెడి నాయిక, జనని నీవె
లక్ష్మి! శార్ఙ్గవల్లభు రమణివమ్మ
ఇందిరా దేవి! ఓ దల్లి! వందనములు.

తా॥ ఓ శ్రీదేవీ! కమలాక్షుడైన శ్రీహరి ప్రియురాలా! ఓ కమలా! కరుణగైకొని ఒకమాట నన్ను చూడుమమా! నేను ప్రథముడను తల్లీ దరిద్రులలో మొదటివాడిని. నీకృపకు నేను అనర్హుడను కాను తల్లీ! నీ దయాసాగర తరంగాలలో తేలియాడుటకు అనుగ్రహింపుము. నన్ను క్రీగంటితోనైనా చూసి దయజూపి రక్షించుము తల్లీ!

స్వర్ణకమలమను పీఠము నధిరోహించి శ్రీలక్ష్మి జగములను పాలించు నాయిక, తల్లి అని ప్రసిద్ధి చెందినది. శార్ఙ్గవల్లభుడైన శ్రీహరి అర్ధాంగి ఈదేవి ఇందిర. దేవతలు సేవించెడి ఈమెకు నా నమస్కారములు.

18 శ్లో॥

స్తువంతి యే స్తుతిభిరమూభిరన్వహం
త్రయీమయీం త్రిభువనమాతరం రమామ్
గుణాధికా గురుతర భాగ్యభాగినో
భవంతి తే భువి బుధ భావితాశయాః

సీ॥ ముల్లోకములకెల్ల తల్లి మహాలక్ష్మి
వేద స్వరూపిణై వెలయు సిరిని
నిత్యమీ స్తుతులచే నెనరొల్క కీర్తించి
కొలుచు వారికి కల్గు కొరతలేక
ఈలోక మందున యెనలేని సిరిగాంచి
సుగుణముల్ వర్ధిల్ల సొంపు మీర
బుధజన మెప్పులన్ పొందెదరవనిలో
వెలుగొందుచుందురు వెతలు లేక

తే॥ దేవి! భృగు నందనగ ఈవె దీప్తి జెంద
విష్ణు హృదయ పీఠిక నేలు వెలది యామె
లక్ష్మి, దామోదరునికీమె రాణి తాను
తల్లి, కమలాలయకు నాదు దండములివె.

తా॥ ఆ శ్రీమహాలక్ష్మి భృగునందన ముల్లోకములకూ తల్లి. ఆ వేదస్వరూపిణిని ప్రేమతో నిత్యము ఈ స్తోత్రములచే కీర్తించి ఎల్లవేళలా కొలుచువారికి కొరతలేక ఈలోకములో సర్వ సంపదలు కలిగి మంచి గుణములు వర్ధిల్లును. వైభవంతో పండితుల మన్ననలు పొందెదరు. దుఃఖరహితులై శోభిల్లుతుంటారు. ఈ కనకధారా స్తోత్రం అంతులేని సంపదల నిస్తుంది. ఆ శ్రీహరిని, దామోదరుని ఆదిశేషునిపై ప్రవళించు స్వామిని ఎల్లవేళలా కొలుచువారిని ఆర్తులను ఆదేవి కాపాడి నిలబెడుతుంది. ఆ నీరజాలయకు శ్రీహరిని కీర్తించు వారంటే అభిమానం. ఇది నిజం.

మంగళ హారతి

పల్లవి ॥ క్షీరాబ్ధి కన్యకకు శ్రీమహాలక్ష్మికిని
నీరజాలయకును నీరాజనం

చ॥ జలజాక్షి మోమునకు జక్కవ కుచంబులకు
1 నెలకొన్న కప్పురపు నీరాజనం
అలివేణి తురుమునకు హస్త కమలంబునకు
నిలువు మాణిక్యముల నీరాజనం

చ॥ పగటు శ్రీవేంకటేశు పట్టపు రాణియై
2 నెగడు సతికళలకును నీరాజనం
జగతి నలమేల్మంగ జక్కదనములకెల్ల
నిగుడు నిజ శోభనపు నీరాజనం

(అన్నమాచార్యులవారి అద్భుత కీర్తన)

స్వాగత వృత్తం:

స్వాగతం పలుక చక్కని తల్లీ!
వేగమే కరుణ వీక్షణనీవే
రాగదే హరికి రాణి! మనోజ్ఞా!
మాగతీ వినవె మాధవు రాణీ!

తల్లి! దీవెనలు తప్పక మాకూ
ఉల్లముల్ నిలుప ఊరట నీయ
చెల్లునీ పలుకు శ్రీహరి చెంతా
మెల్లిగా తెలుపు మీరదు మాటా.

మత్తకోకిల :

శ్రీసతీ! నిను ఆది దేవుడు శ్రీహరిన్ నెర నమ్మితిన్
వాసిగన్నదియైన స్తోత్రము ప్రాప్తిగొన్న సుకృత్యమున్
జేసి తెన్గున జెప్పగల్గితి చేదుకొమ్మని జెప్పవే
చూసి నన్నొక మారు బ్రోవరె జోతలే హరిరాజ్ఞిరో!

ఓం

శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ చంద్రశేఖరాష్టకమ్



శ్లోక, పద్య, తాత్పర్య సహితం

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech

తొలిపలుకు

ఒక 'గురువు' గారికి అంత్యకాలం సమీపించి యాతన పడుతున్నాడు. ఆ నగరంలోనే గొప్ప వైద్యుడు కూడా పెదవి విరిచి ఇక నావల్ల కాదు మీ గురువుగారిని దైవప్రార్థన చేసుకోమనండి ఆయన్ని ఆ దేవుడే కాపాడాలని చెప్పాడు. ఆ మాటకూడా వినపడని ఆ గురువుగారు ఏమంటున్నాడు అని అడిగాడు ఆందోళనతో. సంగతి చెప్పాడు శిష్యుడు.

అప్పుడు ఆ 'గురూజీ' చంద్రశేఖరాష్టకం చదువలేదు ఏడుస్తూ ఇలా అన్నాడు 'ఒరే నాయనా! ఇంత మహానగరంలో ఈ వెధవకన్నా మంచివాడు లేడురా? వాడిని పట్రాండిరా. మీకు దండం పెడతాను అన్నాడుట. అదే మృత్యుభయం అంటే.

ఇట్లాంటి కథలు కోకొల్లలు. ఇవి చెప్పే సత్యం ఒక్కటే. మనిషికి మృత్యువంటే భయం. ఆ భయం నిజంగా చచ్చేదాక పోదు. ఎందుకంటే దాన్ని జయించగలిగిన వాడు పరమాత్ముడైన పరమ శివుడొక్కడే.

ఆకలి, దప్పిక, నిద్ర, రోగము మరియు మరణం జీవికి భగవంతుడు ఇచ్చిన శరీర ధర్మాలు. రాగద్వేషాలు మనసుకిచ్చిన జాడ్యాలు. భయం వీటన్నింటినీ మించిన వ్యాధి. అది కనపడకుండా మనిషిని చంపగలదు.

ఆకలివేస్తే చాలిన తిండి ఉండదేమో అనే భయంతో పందరెట్లు ఆహారం దాస్తాడు. త్రాగడానికి నీరుండదేమోనని నీరు దాస్తాడు. నిద్ర సుఖంగా, తను కోరుకున్నంత సేపు పట్టదేమోనని అన్ని "హంగులూ" ఏర్పాటు చేసుకుంటాడు. రోగభయంతో ఎన్నో పరీక్షలు చేయించుకొని మరీ మందులు మింగుతాడు. ఇక మరణం సంగతి సరేసరి. ఈ అయిపోతుందేమోనన్న భయమే అన్ని అనర్థాలకు మూలం. అన్ని భయాలని మించింది మృత్యు భయం.

మృత్యుంజయుడు శంకరుడు. మానవులంతా ఏదో ఒకరోజున దానికి లొంగక తప్పదు. ఇది భగవంతుడి శిలా శాసనం. ఈ చంద్రశేఖరాష్టకం ఆ మృత్యు భయాన్ని పోగొట్టి అకాల మరణం నుంచి (అసలు ఎన్నటికీ చావులేకుండా కాదు) కాపాడుతుందని పెద్దలు చెబుతారు.

మృకండ మహర్షి ఏకైక సంతానం మార్కండేయుడు. బ్రహ్మ అతనికి అల్పాయువునిచ్చాడు. మృకండుని దుఃఖం చూచిన నారదుడు, బాలుని పార్వతికి నమస్కరింపచేస్తే ఆమె ఆ ముద్దుల బిడ్డను 'దీర్ఘాయుష్మాన్ భవ' అని ఆశీర్వదించింది. సంగతి తెలిసి విచారిస్తున్న ఆమె ఒక ఉపాయం ఆలోచించింది. దాని ప్రకారం మార్కండేయుడు శివలింగమే శరణని ఈ స్తోత్రం పఠిస్తూ కూర్చున్నాడు. యమధర్మరాజు స్వయంగా తన పాశంతో బాలుని ప్రాణాలు తీయబోతే అతను శివలింగాన్ని కౌగలించి శంకరుని శరణు వేడి చంద్రశేఖరాష్టకం పఠించ సాగాడు. అప్పుడు సదాశివుడు ప్రత్యక్షమై బాలుని బాధిస్తున్న యముని త్రిశూలంతో దండించబోయాడు. దేవతలంతా దిగివచ్చి శంకరుని ప్రార్థించి శాంతింపజేసి యముని కాపాడారు. మార్కండేయుడు మృత్యుభయంపోయి చంద్రశేఖర స్తోత్రంతో శివుని కీర్తించాడు. ఈ స్తోత్రం, అష్టకం నిత్య పారాయణ చేసేవారికి అకాల మృత్యుభయం ఉండదని దీవించాడు శివుడు.

మన దినచర్యలో ఎన్నోసార్లు వెంట్రుక వాసిలో మృత్యువుని తప్పించుకుంటుంటాం. ఇది అందరికీ అనుభవమే. ఆ శివధ్యానమే (శివాయ, విష్ణు రూపాయ.... అని గుర్తుంచుకోండి) అలా రక్షిస్తుందని పెద్దల అనుభవం. కనీసం వృద్ధాప్యంలోనన్నా ఈశ్వర ధ్యానం లేనివాడు ఎన్నటికీ మనశ్శాంతి పొందలేడు. వాణ్ణి మృత్యుభయం ఎన్నడూ వదలదు.

చివరికి ఒకమాట. శ్రీచంద్రశేఖరాష్టకాన్ని అలా చదువుకుంటే చాలు గదా తెలుగు పద్యాలెందుకు దండగ అనుకునేవారికి ఒక్కమనవి. రత్నాల హారం ఒకటుంది. దాన్ని ఒకరు కాగితం పెట్టెలో (అట్టపెట్టె) దాస్తే ఒకడు చెక్కపెట్టెలో దాచుకుంటాడు. బంగారం పెట్టెలో బాగా ఉన్నవాడు దాస్తాడు. అక్కడ ప్రాముఖ్యం హారానిది కానీ పెట్టెది కాదు. అట్లే శ్రీచంద్రశేఖరాష్టకం అనే రత్న హారాన్ని కొందరు అర్థ తాత్పర్యం అనే పెట్టెలో దాస్తే నేను పద్య తాత్పర్యం అనే పెట్టెలో పెట్టి ఇస్తున్నాను. పెట్టె నచ్చితే దాచుకోండి. లేకపోతే సరేకాని చంద్రశేఖరాష్టకం చదవండి, మీ పిల్లలతో చదివించండి.

నామనవి

కం॥ సుబ్బమ్మ రామకృష్ణుల
కబ్బితినే అమరవాదినైతిని తామున్
ఉబ్బుచు సంతోషంబున
తబ్బిబ్బై 'పెద్ద' లంత తన్మయులవగా

ఉ॥ శ్రేష్ఠత కల్గు విద్యలను చిన్నతనంబున స్పర్ధలౌను,తా
శ్రేష్ఠపడంతుకన్ వలచి చేతురు స్నేహము పెండ్లియౌనుగా
శ్రేష్ఠపు వృత్తి బట్టెదరు చేతురు పిల్లల 'పెద్ద' వారిగా
శ్రేష్టత ఏమియిందునన, చెప్పగ 'గాలు' కు మాటవచ్చునే?

కం॥ అర్ధములేదీ బ్రతుకున
అర్ధము నార్జించిగూడ అలుపే మిగులున్
'అర్ధము' తరుగును కాలము
స్పర్ధతొ మిత్రులును బోవు బాధే మిగులున్

ఉ॥ దేనికి జన్మకల్గె? నిటు దేనికికల్గు ధనంబు మాన్యతల్?
దేనికి చింతకల్గు?మరిదేనికి రోగము జావుగల్గు?యే
దేని 'మిషౌను'గాని అదియెవ్వరు నేర్తురు కాన మీరలెం
దేని సుఖంబునుండుటకు ఈశ్వరుడొక్కడె దిక్కునిక్కమౌ

కం॥ తరుగని బాధే రోగము
సరికాదుర రోగమెక్కి చంపును నరులన్
కరుగును కాలము సతతము
తిరిగొచ్చున? గడచినట్టి దినమెన్నటికిన్

ఉ॥ శిక్షర జీవితంబనుచు చింతను మానుడు మిత్రులార! మీ
రీక్షణమే, వృధాయగును ఏమిటి లాభము 'ఊకదంచి'? ఈ
కక్షలు కార్పణమ్ములివి కావుర శాశ్వత మందుజేతనే
దీక్షితులై సదాశివుని తేకొని గొల్వరె జన్మధన్యమౌ

అంకితం



ఉ॥ "రాముని నామమొక్కటియె రాముని మించు" అనే
సుబోధయే
రాముని పైన నమ్మికను రంజిలజేసెను
ఓ శివాంశ! ఆ
రాముని ప్రాణమౌ జనకరాజ సునందన
పేర్మితోడశ్రీ
రాముని గూడగొల్చెదవు, రమ్మిది
అంకితమిత్తు మారుతీ!

ప్రార్ధన

కం॥ శ్రీచంద్రశేఖరునికై
నేచెప్పెదస్తోత్రమిట్లు నేర్పుగ తెనుగున్
నేచేయు ఘనత ఏమది
నాచే చేయించు గిరిజనాథుండతడే

కం॥ ఉన్నా కనబడదయ్యెను
ఉన్నాడో లేడోనంచు యోచన కలుగున్
ఉన్నతులకు మాత్రమె తా
నున్నట్లుగ జూపు వాని నొకపరి పిలుతున్

సీ॥ బావ మీసము, మేనబావను, దనుజులన్
గౌరిగాడు, నరికాడు, పోరినాడు
వెన్నలన్, మానంబు, విధివంచితులనాడు
దోచాడు, కాచాడు, బ్రోచినాడు

రాధను, న్యాయధర్మంబులన్, గురువులన్
వలచాడు, నిలిచాడు, కొలిచినాడు
గిరిని, సుజనులను, గీతబోధనునాడు
మోశాడు, చూశాడు, చేసినాడు

తే॥ కుంతి తనయుని, ఆతని సుతుని నతడు
ప్రాణమిచ్చాడు, దీశాడు ప్రాణములను
అతడు సర్వనియంతట హరిని పొగడ
ఈ "క్రమాలంకరణము" నేనెంచినాను

కం॥ వినరయ్య చీమ అయినా
తనుకుట్టదు శివుని ఆజ్ఞదానికి లేకన్
కనరాదు యెట్టి భేదము
అనయము ప్రార్థించరయ్య హరిహరులొకటే.

శ్రీచంద్రశేఖరాష్టకం

శ్లో॥ 1
చన్ద్రశేఖరః చన్ద్రశేఖరః చన్ద్రశేఖరః పాహిమాం ।
చన్ద్రశేఖరః చన్ద్రశేఖరః చన్ద్రశేఖరః రక్షమాం ॥

తే॥ చంద్రశేఖర! పాలింపు స్వామి! నన్ను
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి! నన్ను
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ శ్రీచంద్రశేఖరా! ఓస్వామీ! నన్ను ఏలుకోవయ్య. ఓ చంద్రశేఖరా! చంద్రశేఖరా! నను రక్షించు ప్రభూ!

శ్లో॥2
రత్నసాను శరాసనం రజతాద్రి శృంగనికేతనం
శింజినీకృత పన్నగేశ్వర మంబుజోదర సాయకమ్।
క్షిప్ర దగ్ధపురత్రయం త్రిదశాలయైరభివందితం
చన్ద్రశేఖరమాశ్రయే మమ కింకరిష్యతివైయమః ॥

సీ॥ మేరుపర్వతమదే మేటి విల్లాయెను
చేరె వాసుకి తానె నారి యవుచు
హరితానె స్వయముగా ఆయెను శరముగా
హరుని హస్తంబున అమరినారు
అమితవేగంబుగా అగ్గిబుగ్గగుచున్న
త్రిపురంబులున్‌గల దేవుడతడు
దేవతలందరు దీర్చి కొలువునుండి
ప్రార్థించుచున్నట్టి పరమశివుడు

తే॥ చంద్రశేఖర! నిన్ను నాశ్రయము గొన్న
యముని భయమేమి చేయును అట్టి మమ్ము
చంద్రశేఖర! పాలించు స్వామి! మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ మేరు పర్వతమును ధనస్సుగా, వాసుకీ మహా సర్పము దాని త్రాటివలెను, శ్రీహరిని బాణంగా చేకొని ఆ శివుడు ఆ త్రిపురాసురులను దగ్ధం జేసిన దేవదేవుడు. ఆయనను దేవతలందరూ మ్రొక్కి ప్రార్థింతురు. ఆ చంద్రశేఖరుని ఆశ్రయము పొందిన వారిని ఆ యముడు మాత్రం ఏమి చేయగలడు? చంద్రశేఖరా మమ్ము రక్షించి ఏలుకోవయ్య!

శ్లో॥ 3
పంచపాదవ పుష్పగంధ పదాంబుజ ద్వయ శోభితం
ఫాలలోచన జాతపావక దగ్ధ మన్మథ విగ్రహమ్।
భస్మ దిగ్ధ కళేబరం భవనాశనం భవ మవ్యయం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతివై యమః॥

సీ॥ ఐదు తరువులిచ్చు అలరుసువాసనన్
పదపద్మయుగ్మము పరిమళించ
నెన్నుదుటను కన్ను నిప్పులు రాల్చంగ
బూదైన మదనుకు పోయె 'మేను'
తనువంత ప్రీతిగా ధరియించి భస్మంబు
తిరుగాడు చుండేటి దేవుడీవు
జగతికారకుడ! నాశనములేని హరుండ!
సంసారమీదగ సాయమిమ్ము

తే॥ చంద్రశేఖర! నిన్నునాశ్రయము గొన్న
యముని భయమేమి చేయును అట్టి మమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ మందారము, పారిజాతము, సంతానము, హరి చందనము, కల్పవృక్షము అను ఐదు దేవతా వృక్షముల పుష్ప సుగంధములచే పరిమళింపబడిన పాదములు

పుష్ప సుగంధములచే పరిమళింపబడిన పాదములు గల నీవు నుదుట మూడవకన్ను శోభించు శివుడవు. మన్మథుని ఆ కన్నుతెఱచి దగ్ధం చేసినావు. తెల్లని విభూది ధరించిన నీవు భవనాశకుడవు. నాశమేలేని వాడవు. జగత్కారణమవు. ఓ చంద్రశేఖర! నీ శరణార్థులను ఆ యముడు కూడా ఏమీ చేయలేడు.

శ్లో॥ 4
మత్తవారణ ముఖ్యచర్మ కృతోత్తరీయ మనోహరం
పంకజాసన పద్మలోచన పూజితాంఘ్రి సరోరుహమ్।
దేవసింధు తరంగ శీకర సిక్త శుభ్ర జటాధరం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతివై యమః॥

సీ॥ గజదనుజేశ్వర ఘనచర్మమొప్పుగా
నగు ఉత్తరీయమే అందమీయ
పద్మసంభవుడును పద్మనాభుండును
గొలిచెడి పద పద్మముల విభుడవు

ఆకాశగంగమ్మ నావేణి బిగియించ
అలలతుంపరలచే అడ్డులేక
తడిసి శుభ్రంబైన తలజటాజూటంబు
ధరియించు ఓ ప్రభూ! పరమశివుడ!

తే|| చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టిమమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా|| మదించిన గజాసురుని చర్మమును వస్త్రముగా (ఉత్తరీయముగా) నీ సౌందర్యం పెంచబడినది. బ్రహ్మ విష్ణువులచే పూజింపబడు పాదపద్మములు గలవాడవు. ఆకాశగంగ యొక్క తెల్లని నురుగుచేత తడిసిన కేశసంపద గల ఓ జటాజూటధరా! హరా! నిన్నాశ్రయించిన భక్తుని కాలుడైన ఆయముడు మాత్రం ఏమి చేయగలడు?

శ్లో|| 5

**యక్షరాజసఖం భగాక్ష హరం భుజంగ విభూషణం
శైల రాజసుతా పరిష్కృత చారువామ కళేబరమ్||
క్ష్వేళనీల గళం పరశ్వథ ధారిణం మృగ ధారిణం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతివై యమః||**

సీ|| ధనదుండు స్వయముగా తానె నీవాడయ్యె
భగుని కన్నుల బీకు వరదుడీవు
బుసకొట్టు పాములే భూషణంబులు నీకు
పార్వతి నీ వామ భాగమయ్యె
కాలకూటము గ్రోలి కాపాడ భువనాల
గళసీమనీలమై కాంతి బెంచె
పరశువు చేబట్టు పరమ శివుడవీవు
మృగచర్మధారివై జగమునిలుపు

తే|| చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టి మమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి! మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా|| ఆ మహాదేవునికి స్వయంగా ధనాధిపతియైన కుబేరుడే దాసుడు. భగుని కన్నులు పెరికిన వాడునూ, ఫణిరాజును ఆభరణముగా ధరించిన వాడునూ, శైలసుతను వామ భాగమున నిలుపుకొన్న అర్ధనారీశ్వరుడునూ, అమృతమునకై యత్నించు దేవాసురులు హాలాహలము వెలువడి భీతిల్లగా దానిని గ్రోలి ఉదరముననున్న లోకాల సేమమునకై కంఠమున నిల్వగా నీలముగా మారిన నీలకంఠుడు ఆ స్వామి. పరశువు ఆయుధముగా గల శివుడు జింకను హస్తమున ధరించును. అట్టి చంద్రశేఖరుని శరణన్న వానిని ఆ యముడు మాత్రం ఏమి జేయగలడు?

శ్లో|| 6

**కుండలీకృత కుండలేశ్వర కుండలం వృషవాహనం
నారదాది మునీశ్వర స్తుత వైభవం భువనేశ్వరమ్|
అంధకాంతక మాశ్రితామర పాదపం శమనాంతకం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతి వైయమః||**

సీ|| గుండ్రంబుగా జుట్టి కుండలంబై ద్రోచి
సర్పరాజులు నీదు సౌరుబెంచె
వృషభవాహనుడవై పృథ్వీతలము జుట్టి
భువనాల నేలువిభుండవీవు
నారదాదులు గొల్చు నానావిధంబులన్
అంధకాంతక నీదు అతిశయంబు
కల్పవృక్షంబట్లుగా మనలన్ దీర్చి
యమునే జయించిన అధిపుడీవు

తే॥ చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టిమమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ గుండ్రముగా చుట్ట చుట్టుకున్న సర్పరాజులు స్వామికి కుండలములుగా అమరినవి. తన వృషభ వాహనమెక్కి సదా పయనించెడి ఓ శంకరా సర్వలోక అధిపతివి నీవే. నీ వైభవమును నారదాదులు గానం చేస్తుంటారు. ఆశ్రితుల పాలిటి కల్పవృక్షమైన వాడవు నీవే. అంధకాసురుని అంతమొందించిన నీవు స్వయముగా ఆ యముని మదమునణచిన వాడివి ఓ చంద్రశేఖరా! నీ శరణు గోరిన వానిని ఆ యముడు మాత్రం ఏమి చేయగలడు?

శ్లో॥ 7

భేషజం భవరోగిణా మఖిలా పదా మపహారిణం
దక్షయజ్ఞ వినాశనం త్రిగుణాత్మకం త్రివిలోచనమ్।
భుక్తి ముక్తి ఫలప్రదం సకలాఘ సంఘ నిబర్హణం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతి వై యమః॥

సీ॥ సంసార రోగాన సతమతంబౌ వారి
వెతల బోనాడెడి వేల్పు వీవు
దక్ష ప్రజాపతి తలపెట్టు యజ్ఞంబు
ద్వంసంబు జేయించు దమనుడీవు
త్రిగుణాత్మకుడవీవు దేవ! ముక్కంటివి
భుక్తి ముక్తులనిచ్చు పూజ్యుడీవు
పాపుల సర్వ పాపమ్ముల హరియించి
దారి జూపించేటి తండ్రివీవు

తే॥ చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టిమమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ సంసారమను పెద్ద రోగమునకు సరియైన ఔషధము నీవే. దీని బాధితులకు కష్ట నివారణ నీవే చేయగలవు. దక్షయజ్ఞ వినాశనముచే దుష్టశిక్షణ జేసిన దురిత దూరుడవు. నీవు త్రిగుణమయమైన ప్రకృతి నాధుడవు అహంకార నిరోధకుడవు. ముక్కంటివి. తిండి పెట్టినా మోక్షమిచ్చినా నీకే సాధ్యం. సర్వపాప హరుడవు భక్తులకు తండ్రివి. ఓ చంద్రశేఖరా! నీ శరణు పొందినవానిని ఆ యముడు ఏమిజేయగలడు?

శ్లో॥ 8

భక్తవత్సల మర్చితం నిధి మక్షయం హరిదంబరం
సర్వభూత పతిం పరాత్పరమప్రమేయ మనుత్తమమ్
సోమవారిణ భూహుతాశన సోమపానిల ఖాకృతిం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతివై యమః॥

సీ॥ భక్తవత్సల, దిగంబర, నీవు ఎల్లర
పూజితుడక్షయుడు జగపతివి
సర్వభూతపతివి, సర్వోత్తముడవీవు
హే పరాత్పర! అప్రమేయ! ఈశ!
రవిచంద్రులగ్ని జలము వాయువులయందు
సర్వవ్యాప్తంబాకసంబునందు
భూమండలంబందు భూసురోత్తములందు
అష్టమూర్తులయందు అలరు దేవ!

తే॥ చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టిమమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ భక్తులయందు అమిత వాత్సల్యముగలవాడును, భక్తులకే అర్పించబడిన వాడును, భక్తుల పాలిటి పెన్నిధియు నీవే. అక్షయ రూపుడవు, దిక్కులే వస్త్రములుగా గల దిగంబరుడవు, సర్వభూతపతివి, ఊహించుటకే పరిమితిలేని అప్రమేయుడవు. పరాత్పరుడవు (పరబ్రహ్మవు). మిక్కిలి ఉత్తముడవు. సూర్యచంద్రులు, జలము, అగ్ని, ఆకాశము, భూమి, సోమయాజి (సత్ బ్రాహ్మణుడు) అను ఎనిమిది రూపములలో ప్రపంచమున కనిపించు ఈశ్వరుడవు నీవే. ఓ చంద్రశేఖరా! నీ శరణు గోరిన వానిని ఆ యముడు మాత్రం ఏంజేయగలడు?

శ్లో॥ 9

**విశ్వసృష్టి విధాయకం పునరేవ పాలన తత్పరం
సంహరంతమపి ప్రపంచ మశేష లోకనివాసినమ్।
క్రీడయంత మహర్నిశం గణనాథ యూథ సమన్వితం
చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతి వైయమః॥**

సీ॥ విశ్వంబునంతయు విరచించువాడవు
విశ్వపాలకుడును విధియు నీవె
విశ్వాంతకుడవీవె విశ్వనాధుడవీవె
ఎల్లలోకాలకు ఈవెగతివి
ఎల్లవేళలయందు ఈవెనర్తించుచు
నటరాజువవుదువు పటుతరముగ
గణనాధుతో తాము కలిసి పూజింతురు
ప్రమథ గణములన్ని పలువిధముల

తే॥ చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టిమమ్ము
చంద్రశేఖర! పాలింపు స్వామి మమ్ము
చంద్రశేఖర! రక్షించు శరణమిమ్ము

తా॥ ఈ అఖండ విశ్వానికి సృష్టి స్థితిలయ కారకుడవు నీవే అన్ని లోకాలలో (అంతర్యామి రూపుడవై) నివసిస్తూ ఎల్లప్పుడూ నటరాజుగా నర్తించుచూ సదానందుడవై యుందువు. ప్రమథ గణములతో గూడి ఆ గణపతి నిన్ను ఎల్లవేళలా సేవించుచుండును. నిరాడంబురడవైన ఓ చంద్రశేఖరా! నీ శరణు బొందిన వానిని ఆ యముడు మాత్రం ఏమి జేయగలడు?

శ్లో॥ 10

**మృత్యుభీత మృకండు సూనుకృతస్తవం శివసన్నిధౌ
యత్రకుత్రచయః పఠేన్న హితస్యమృత్యుభయంభవేత్
పూర్ణమాయుర రోగతా మఖిలార్థ సంపదమాదరం
చంద్రశేఖర ఏవతస్య దదాతి ముక్తి మయత్నతః॥**

సీ॥ తన మృత్యుభయముచే మనసంత వేధింప
బడిన మార్కండేయు ప్రార్థన ఇది
మృత్యుంజయుండును నిత్య మంగళ ప్రదున్
గొలిచెడి స్తవమిది గుణకరంబు
శివసన్నిధినియైన చిత్తమొచ్చినచోట
చదువు వానికి మేలు నిదియె జేయు
ఆరోగ్యమిచ్చును అఖిలార్థములనిచ్చు
ఆదర గౌరవాలందజేయు

తే॥ చంద్రశేఖర! నిన్నునాశ్రయముగొన్న
యముని భయమేమి జేయును అట్టిమమ్ము
చంద్రశేఖర! అఖిలార్థ సంపదలను
శరణమీవయ్య ముక్తికి సాధనమదె.

తా॥ మృత్యుభయము చేత కలత జెందిన ఆ మృకండమహాముని కుమారుడు మార్కండేయుని చేత చెప్పబడిన ఈ స్తోత్రం మంగళకరుడు, మృత్యుంజయుడునగు ఆ శంకరునికై చెప్పబడినది. దీనిని శివసాన్నిధ్యమున (శివాలయమున) గానీ, వీలయిన చోటగాని పఠించి ఆ పరమశివుని శరణు గోరిన వారికి జీవనమున ఆరోగ్య, ఐశ్వర్యములు, ఆదర గౌరవములు, అంత్యమున ముక్తి లభించును. చంద్రశేఖరుడే స్వయముగా అప్రయత్నముగా అవి అంద జేయును. చంద్రశేఖరుడి పాదాల సాక్షిగా ఈమాట నిజము.

శ్రీ చంద్రశేఖర స్తోత్రము

శ్లో॥ 1

సంసార సర్పదష్టానాం, జంతూనా మవివేకినామ్
చంద్రశేఖరపాదాబ్జ స్మరణం పరమౌషధమ్ ॥

తే॥ ఘోర సంసారమను పాముకోరలందు
బడుచు, స్పృహపోవు మృగముల వంటి మమ్ము
చంద్రశేఖరు పాదాబ్జ స్మరణమొకటె
గొప్ప ఔషధమద్దాని గ్రోలరేల?

తా॥ భయంకరమైన సంసారమను విష సర్పము యొక్క కోరలలో చిక్కి స్పృహబోయిన జంతువుల వంటి మానవులకు, ఆ చంద్రశేఖరుని పదకమల ధ్యానమే గొప్ప ఔషధము. ఓ మానవులారా ఆ మందు నెందుకు త్రాగరు?

శ్లో॥ 2

రుద్రం, పశుపతిం, స్థాణుం, నీలకంఠ ముమాపతిమ్।
నమామి శిరసా దేవం, కిన్నోమృత్యుఃకరిష్యతి?॥

తే॥ రుద్ర! పశుపతీ! స్థాణుడా! భద్రమిమ్ము
నీలకంఠుడా! భర్తవు శైలసుతకు
శిరసు వంచి నమస్కృతి జేతు దేవ!
మృత్యువదియేమి జేయును సత్యమిదియె!

తా॥ ఓ రుద్రుడా! పశుపతీ! స్థాణుడా! నీలకంఠా! పార్వతీ రమణా! క్షేమము నిమ్ము. తలవంచి నమస్కరించెదను. ఓ దేవా! మమ్మల్ని ఆ మృత్యువు మాత్రం ఏమి జేయగలదు?

శ్లో॥ 3

కాలకణ్ఠం కాలమూర్తిం కాలాగ్ని కాలనాశనమ్।
నమామి శిరసా దేవం, కిన్నోమృత్యుః కరిష్యతి॥

తే॥ కాలకంఠుడ వీవయ్య కాలమూర్తి!
ఘనుడ కాలాగ్ని నీవెగా కాలనాశ!
శిరసువంచి నమస్కృతి జేతుదేవ!
మృత్యువదియేమి జేయును? సత్యమిదియె

తా॥ ఓ చంద్రశేఖరా! నీవు నల్లని గళముగల కాలమూర్తివి. నీవు కాలాగ్నివి. కాలనాశకుడవు కూడా నీవే. నీకు శిరసు వంచి నమస్కరించెదను. నిన్ను శరణు గోరిన నన్ను మృత్యువు మాత్రం ఏమిచేయగలదు?

శ్లో॥ 4

అనంత మవ్యయం శాన్తమక్షమాలాధరం హరమ్।

నమామి శిరసా దేవం, కిన్నోమృత్యుః కరిష్యతి॥

తే॥ నీవనంతుడవవ్యయు డవుదు వీవె

శాంతు డక్షమాలాధరుం డంతకుడవు

శిరసు వంచి నమస్కృతి జేతు దేవ!

మృత్యువదియేమి జేయును? సత్యమిదియె.

తా॥ ఓ ప్రభూ! నీవు అనంతుడవు. అవ్యయుడవు (వృద్ధి క్షయము రెండూ లేని వాడవు) శాంత స్వరూపుడవు. అక్షమాలను ధరించువాడవు. నీకు శిరసువంచి నమస్కరించెదను. మమ్ముమృత్యువు మాత్రం ఏం చేయగలదు? ఓ చంద్రశేఖరా! నీకు నమస్కరించెదను.

శ్లో॥ 5

ఆనందం పరమం నిత్యం, కైవల్యపద కారణమ్।

నమామి శిరసా దేవం, కిన్నో మృత్యుఃకరిష్యతి॥

తే॥ నీవు ఆనందరూపివి, నిత్యుడీవె

పరమమీవెగా కైవల్య కారణమవు

శిరసువంచి నమస్కృతి జేతు దేవ!

మృత్యువదియేమి జేయును? సత్యమిదియె.

తా॥ ఓ చంద్రశేఖరా! నీవు ఆనందరూపివి. ఎల్లప్పుడూ స్థిరంగా వుండేటి నిత్యుడవు, పరమము నీవే. కైవల్య ప్రదాత కూడా నీవే. నీకు శిరసు వంచి నమస్కరించెదను. నన్ను మృత్యువు మాత్రం ఏం చేయగలదు?

శ్లో॥ 6

దేవదేవం జగన్నాథం, దేవేశం వృషభధ్వజమ్।

నమామి శిరసా దేవం, కిన్నోమృత్యుః కరిష్యతి?

తే॥ దేవనాథుడ వీవయ్య దేవదేవ!

వృషభధ్వజుడీవు జగముల మిషవు పతివి,

శిరసువంచి నమస్కృతి జేతు దేవ!

మృత్యువదియేమి జేయును? సత్యము శివ!

తా॥ ఓ దేవదేవా! నీవు దేవపతివి, వృషభధ్వజుడవు జగత్పతివి. ఓ చంద్రశేఖరా! నీకు శిరసువంచి నమస్కరించెదను. అట్టి నన్ను మృత్యువు మాత్రం ఏం చేయగలదు?

శ్లో॥ 7

స్వర్గాఽపవర్గదాతారం, సృష్టిస్థిత్యన్తకారిణమ్।

నమామి శిరసా దేవం, కిన్నోమృత్యుః కరిష్యతి?

తే॥ స్వర్గధామమున్, ముక్తిని సాధ్యపరచు

సృష్టి, స్థితి లయ కారక! శివ! మహేశ!

శిరసు వంచి నమస్కృతి జేతు దేవ!

మృత్యువదియేమి జేయును? సత్యముగను

తా॥ నీవు స్వర్గవాస ప్రదాతవు. ముక్తిదాతవు. సృష్టి స్థితిలయ కారకుడవు. స్వామీ! నన్ను రక్షించుము. ఓ చంద్రశేఖరా! నీకు నమస్కరించెదను. నీ శరణు కోరిన నన్ను మృత్యువు మాత్రం ఏం చేయగలదు?

శ్లో॥ 8

గంగాధరం శశిధరం, శంకరం శూలపాణినమ్।

నమామి శిరసా దేవం, కిన్నోమృత్యుః కరిష్యతి?

తే॥ శంకరుడవీవె ఓ స్వామి! శశిధరుడును

శూలపాణి! గంగాధర! కొలుతునిన్ను

శిరసువంచి నమస్కృతి జేతు దేవ!

మృత్యువదియేమి జేయును? సత్యముగను.

తా॥ ఓ శంకరా! నీవు చంద్రుని శిరస్సున ధరించిన త్రిశూల పాణివి. గంగాధరుడవు. ఓ స్వామీ నిన్ను పూజించెదను. శిరసువంచి నమస్కరించెదను. నన్ను మృత్యువు మాత్రం ఏం జేయగలదు?

శ్లో॥ 9

భస్మోద్ధూళిత సర్వాంగం, నాగాభరణభూషితమ్
నమామి శిరసా దేవం, కిన్నో మృత్యుః కరిష్యతి?

తే॥ భస్మధూళి సర్వావయవముల నొప్ప
నాగులాభరణమ్ములు నయము మీర
శిరసువంచి నమస్కృతి జేతుదేవ!
మృత్యువదియేమి జేయును? సత్యముగను

తా॥ నీ శరీరమంతయూ భస్మముచే అలంకరింప బడినది. సర్పములన్నీ నీకు చక్కని ఆభరణాలుగా శోభ కలిగిస్తున్నవి. ఓ చంద్రశేఖరా! నీకు శిరసాభివందనము చేసెదను. నన్నుమృత్యువేమి చేయగలదు?

శ్లో॥ 10

మార్కండేయ కృతం స్తోత్రం, యఃపఠేచ్ఛివ సన్నిధౌ।
తస్యమృత్యుభయం నాస్తి, సత్యం సత్యంవదామ్యహమ్॥

తే॥ ఆ మృకండుని సూనుడు అందజేయు
స్తోత్రమిద్దాని జదువ త్రినేత్రు నెదుట
గాని, వేఱొండు తావునగాని జదువ
మృత్యుభయమేది? కలుగదు సత్యమిదియె

తా॥ ఆ మృకండ మహాముని పుత్రుడైన మార్కండేయునిచే చెప్పబడిన ఈ స్తోత్రము ఆ శివసాన్నిధ్యంలో గానీ, మరెక్కడైనను గాని చదివినచో మృత్యుభయము కలుగదు. ఈ మాట నిజము.

శ్లో॥ 11

శివేశాన మహాదేవ వామదేవ సదాశివ।
కల్పాయుర్దేహి మేపూర్ణం, యావదాయురరోగతామ్॥

తే॥ ఓ మహాదేవ! ఈశాన! వామదేవ!
ఓ సదాశివ! ఈ కల్పముండు దనుక
పూర్ణఆయువు నీయుము పుడమియందు
ఆయువున్నంత నారోగ్య మదియు నిమ్ము

తా॥ ఓ మహాదేవా! శివా! ఈశ్వరా! వామదేవా! సదాశివా! చంద్రశేఖరా! ఈ కల్పపర్యంతము పూర్ణాయువు నిచ్చి నీభక్తులను కాపాడుము. ఈ భూమిపై ఆయువు వున్నంత వరకు చక్కటి ఆరోగ్యం కూడ ఇచ్చి మమ్ము కాపాడుము.

(ఇతి శ్రీమాఘమాహాత్మ్యే మార్కండేయకృతం
శ్రీ చంద్రశేఖరాష్టకం సంపూర్ణం)

